తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
12-05-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 264 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
జయభేరి



# బీజేపీకి అద్భుత విజయం

- తెలంగాణలో అద్భుత ఫలితాలు రాబోతున్నాయి
- దక్షిణాదిలో బీజేపీ అధ్భుతంగా విజయం సాధించబోతుంది
- తెలంగాణా రాష్ట్రంలో బిజెపి 10 నుండి 13 సీట్లు గెలుస్తుంది
- తెలంగాణ ప్రభుత్వం స్టీరింగ్ ఇంకా ఓవైసీ చేతిలోనే ఉంది
- ప్రధాని మోదీ పై ఒక్క అవినీతి మరక, ఆరోపణలు లేవు
- కశ్మీర్ ఎప్పటికీ భారత్ లో అంతర్భగమే
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**జయభేరి, హైదరాబాద్, మే 11**

జూన్ ఫలితాల్లో దక్షిణ భారతదేశంలో.. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు బీజేపీయే గెలువబోతోంది. తెలంగాణలో.. మేం 10కి పైగా సీట్లు గెలువబోతున్నాం. 13 సీట్లలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉందని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు. ముస్లీం రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 10 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే.. ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తామని ఆయన స్పష్టం చేశారు. తొలగించిన ముస్లీం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు ఇస్తామన్నారు. వనపర్తి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న అమిత్ షా..ఈ సంచలన కామెంట్లు చేశారు. దళితుడిని రాష్ట్రపతి చేసిన ఘతన ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. ఎస్సీల పక్షాన మోదీ ఉన్నారని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. ఓవైపు 12 లక్షల కోట్ల అవినీతికి కూటమి.. మరోవైపు 25 పైసల అవినీతి కూడా లేని మోదీ కూటమి అధికార అహంకారం తలకెక్కిన ఇండికూటమి.. 23 ఏళ్లుగా.. సెలవు లేకుండా దీపావళిని కూడా సైనికుల మధ్య జరుపుకునే మోదీ కూటమిఈ పదేళ్లలో మేం దేశ అంతర్గత భద్రత, ఆర్థిక వ్యవస్థ, మౌలికవసతుల అభివృద్ధి,

...మిగతాది 2 లో

# ఓటేద్దాం.. రండి...

## గిట్టుబాటు ధరలు లేకపోవడానికి వారే కారణం
## పద్మనాభ స్వామి సాక్షిగా చెప్తున్న ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తా
## రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ సహా ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం.. ప్రియాంక గాంధీ



**జయభేరి, హైదరాబాద్, మే 11**

మోదీ, అమిత్ షా సంక్రాంతి గంగిరెద్దుల్లా రాష్ట్రానికి వస్తున్నారు' అని బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాణహితచేవెళ్లను పడావు పెట్టి ఈ ప్రాంతాలను ఎండబెట్టిందని తండూరు జనజాతర సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల కారణంగానే రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తండూరు జన జాతర సభలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 'వికారాబాద్ అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ ఈరోజు కాలుష్యమైపోయింది. మన ప్రాంతం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి. పద్మనాభ స్వామి సాక్షిగా చెప్తున్న ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తాను. 7,500 కోట్ల రైతు భరోసా నిధులును రైతు ఖాతాల్లో వేసాం. మోదీ, అమిత్ షా సంక్రాంతి గంగిరెద్దుల్లా రాష్ట్రానికి వస్తున్నారు' అని బీఆర్ఎస్, బీజేపీలపై మండిపడ్డారు. తెలంగాణలో రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సహా ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాంమని ప్రియాంక గాంధీ అన్నారు. అతికొద్ది మంది ధనమంతుల కోసం మాత్రమే బీజేపీ

...మిగతాది 2 లో



# పోలింగ్ కు పోలీసులు సిద్ధం

రాచకొండ సీపీ తరుణ్ జోషి

**జయభేరి, రాచకొండ :**

లోక్ సభ ఎన్నికలకు పటిష్టమైన బంద్ బస్త్ ఏర్పాటు చేసాము. ఎల్లుండి 7 నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుందని రాచకొండ సిపి తరుణ్ జోషి అన్నారు.. దేశంలోనే అతి పెద్ద కమిషనరేట్ రాచకొండ కమిషనరేట్. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5 పార్లమెంట్ కాంస్టిట్యూఎన్సీ, 13 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. 3396 పోలింగ్ స్టేషన్స్ , 1590 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయి , అందులో 533 క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, 188 క్రిటికల్ లొకేషన్స్ ఉన్నాయి. రాచకొండ పోలీస్ కమిషనరేట్లో 328 రూట్లు 8 డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ 3 స్ట్రాంగ్ రూమ్స్/ కౌంటింగ్ సెంటర్స్ ఉన్నాయి.

...మిగతాది 2 లో

# గజ్వేల్ లో బీఆర్ఎస్ రోడ్ షో

**జయభేరి, గజ్వేల్:**

మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామారెడ్డికి మద్దతుగా గజ్వేల్ లో రోడ్ షోలో మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నిర్వహించారు. హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు, బిజెపి వాళ్లు వచ్చి అబద్ధపు మాటలు చెప్పి వెళ్ళారు. వెంకట్ రామా రెడ్డి చెప్పినవి చేస్తా అని కుటుంబం మీద ఒట్టు వేశారు.పేదలకు విద్య, ఉపాధి కల్పన, ఉద్యోగ శిక్షణ, 10 లక్షల ప్రమాద బీమా, ఉచితంగా ఫంక్షన్ హాళ్లు తెస్తా అంటున్నాడు.మంచి వ్యక్తి ఆలోచించి ఓటు వేయండి వెంకటరామరెడ్డిని గెలిపించండి. గజ్వేల్ రూపురేఖలు మార్చింది కేసీఆర్. తెలంగాణ ప్రదాత మాత్రమే కాదు. గజ్వేల్ నవనిర్మాత మన కేసీఆర్..అన్ని గజ్వేల్ కేనా అన్న వాళ్లు. సిగ్గులేకుండా వస్తున్నారు. ఓట్లు అడుగుతున్నారు.బిజెపి అభ్యర్థి ఎలా వస్తున్నాడు. ఎలా ఓట్లు అడుగుతున్నాడు.గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకున్న వాళ్లకు, అభివృద్ధి చేసిన వాళ్లకు మధ్య ఈ ఎన్నిక జరుగుతున్నది. దుబ్బాకలో ఎమ్మెల్యేగా గెలిచాక ఒక్క పని చేయలేదు. దుబ్బాకలో పని చేయని రఘునందన్ మెదక్ పార్లమెంట్ లో ఎలా

...మిగతాది 2 లో





# కాళేశ్వరం.. విచారణ ముమ్మరం

**జయభేరి, హైదరాబాద్, మే 11:**

ళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో మూడు పిల్లర్ల కుంగుబాటు, నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం ఆరోపణలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కొనసాగుతోంది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ సారథ్యంలో ఎంక్వైరీ కమిషన్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇటీవలే బృందం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించింది. బ్యారేజీలను పరిశీలించి సాంకేతిక అంశాలనూ సేకరించింది. ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదికతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలో తెలుసుకున్న అంశాలు, ప్రజాభిప్రాయ సేకరణలో తమ దృష్టికి వచ్చిన విషయాలు, కాగ్, విజిలెన్స్, సాంచ్ రిపోర్టులపై పీసీ ఘోష్ వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గురువారం బీఆర్కే భవన్‌లో ఇరిగేషన్ అధికారులు, ఈఎన్సీలు నాగేందర్, అనిల్ కుమార్‌లతో భేటీ అయ్యారు. దర్యాప్తును ముమ్మరం చేసి జూన్ 30వ తేదీలోగా రిపోర్టును ప్రభుత్వానికి అందించాలని కమిషన్ భావిస్తున్నది.పీసీ ఘోష్

...మిగతాది 2 లో

# తొక్కాలని చూస్తే.. అంత ముందుకు...



**జయభేరి, న్యూఢిల్లీ, మే 11:**

ఆమ్ ఆద్మీ పార్టీ చాలా చిన్న పార్టీ అన్నారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఈ పార్టీ స్థాపించి కేవలం 10 సంవత్సరాలు అయిందన్నారు. ప్రస్తుతం తన పార్టీ రెండు రాష్టాల్లో అధికారంలో కొనసాగుతోందని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తొలి సారి మీడియా సమావేశం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల వేళ కేజ్రీవాల్ ఇదే తొలి ప్రెస్ మీట్. తన పార్టీని అంతం చేయాలని కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీలోని దాదాపు 4 కీలక నేతలను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారన్నారు. ఏడాది కాలంగా ఈ అరెస్టులు

...మిగతాది 2 లో

# ముగిసిన ఎన్నికల ప్రచారం

4 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బీజేపీకి అద్భుత విజయం

డిజిటల్ ఇండియా, స్టార్టప్ వంటివాటిలో గణనీయమైన ప్రగతిని సాధించాం... 20సార్లు లాంచ్ చేసినా.. రాహుల్ లాంచింగ్ ను కాంగ్రెస్ విజయవంతంగా చేపట్టలేకపోతోంది. 21వసారి కూడా అదే విఫలప్రయత్నం దిశగా వారు పని చేస్తున్నారు. కానీ ఈ పదేళ్లలో రాష్ట్రప్రభుత్వాల తీరుతో రాష్ట్రం ఆర్థికంగా వెనుక బడిందని...ఆంధ్రప్రదేశ్ కు రూ.15వేల కోట్లు లభిస్తే.. ఇవాళ ఒక్క తెలంగాణకే రూ.60వేల కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ గా లభిస్తోంది.మౌలికవసతులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులకోసం.. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి 2014 వరకు వచ్చిన నిధులకంటే.. ఈ పదేళ్లలో రెట్టింపు నిధులు మోదీ గారు ఇచ్చారు. అవినీతి, అక్రమాలు, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ రాజకీయాలు భ్రష్టు పట్టాయి.ఈ పరిస్థితి అర్థం చేసుకున్న ప్రజలు ఈసారి వీలైనన్ని ఎక్కువసీట్లలో బీజేపీకి విజయాన్ని కట్టబెట్టనున్నాయి.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. నడిపేది మజ్లిస్ పార్టీయే అని తెలిపారు.కాంగ్రెస్ 6 గ్యారెంటీల అమలులో విఫలమైంది.2 లక్షల రుణమాఫీని సోనియా జన్మదినం రోజు చేస్తామన్నారు.సోనియా ఎన్నవ పుట్టినరోజు అనేది చెప్పలేదు. రైతులకు రూ.15వేల రైతు భరోసా అన్నారు. అది కూడా చేయలేదు. క్వింటాలుపై ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తా అన్నారు ఇవ్వలేదు.మహిళలకు రూ.2500 ఇస్తామన్నారు అది కూడా చేయలేదు.ఇవేవీ చేయలేదు.. కానీ.. హైకమాండ్ కు ఇచ్చిన ఒక్క హామీని మాత్రం పూర్తిచేస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎన్నికలకోసం తెలంగాణ నుంచి వసూలు చేసి పంపిస్తున్నారు.కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్, కూటమి నాయకుడు ఫారూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దేశసమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు.

## ఓటేద్దాం.. రండి...

పనిచేస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'నిరుపేద, మధ్యతరగతి, సామాన్యుల కోసం బీజేపీ ఎప్పుడు పనిచేయలేదు. ప్రజలపై అధిక పన్నుల భారం మోపారు. రైతులు నష్టపోతున్నా కేంద్రం వారికి ఎలాంటి సహకారం అందించడం లేదు. బీజేపీ ఎప్పుడు ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజలపై ట్యాక్స్ య భారం మోపింది. చిన్న వ్యాపారుల సమస్యలు ఏటా పెరుగుతున్నాయి. నోట్ల రద్దు, జీఎస్టీ వసూళ్ల వల్ల సామాన్యుల నడ్డి విరిగిపోయింది. పాలమూరురంగారెడ్డికి జాతీయ పార్టీ హోదా అడిగినా ఇవ్వలేదు. ఐఐఎం, మెడికల్ కాలేజ్, నవోదయ వంటివి అడిగినా ఇవ్వలేదు. రుణమాఫీ, కాజీపేట రైల్వే కోచ్ వంటివి అడిగినా ఇవ్వలేదు. పేద రైతులు రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 16 లక్షల కోట్ల రూపాయలను ధనవంతులకు రుణమాఫీ చేశారు. మీరు కష్టపడి సంపాదించుకున్న సొమ్ము బడాబడా వ్యాపారవేత్తల చేతుల్లోకి వెళ్తోంది. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ కేవలం ధనవంతుల విషయంలోనే జరిగింది.దేశంలో 70 కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణకు పదేళ్లలో మోదీ ఏం ఇచ్చారు? అధికారం కోసం మోదీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. ఇందిరా గాంధీని ఆదరించిన నేల ఇది. సోనియా గాంధీని మీ తల్లిలాగా చూసుకుంటున్నారు. తెలంగాణతో మాకు ప్రత్యేక అనుబంధం ఉంది. మహాత్మా గాంధీ విధానాలతో కాంగ్రెస్ ముందుకు వెళ్తోంది' అని ప్రియాంక గాంధీ అన్నారు.

## తొక్కాలని చూస్తే.. అంత ముందుకు...

జరుగుతున్నాయని వివరించారు. అందులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్ ఈ నలుగురు ఉన్నారన్నారు. దేశంలో చాలా పెద్ద పెద్ద పార్టీల నేతలను అరెస్ట్ చేసి జైల్లో పెడితే పార్టీ అంతరించిపోతుందన్నారు. అందులో భాగంగానే ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలను అరెస్ట్ చేస్తే పార్టీ అంతరించి పోతుందని భావించారన్నారు. కానీ అలా జరగలేదన్నారు. ఈ పార్టీని ఎంత తొక్కాలని ప్రయత్నిస్తుంటే అంత ఎత్తుకు ఎదుగుతోందని చెప్పారు సీఎం కేజ్రీవాల్.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే తనతో సంప్రదింపులు జరపాలని, అది దేశానికి మంచి వాతావరణాన్ని అవలంభింపజేస్తుందన్నారు. కానీ ఓ పార్టీ మాట వినలేదని తమపై కేసులు పెట్టి జైళ్లకు పంపించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య పాలన అంటే తనదని ఒక ఉదాహరణ చెప్పారు. 2015 ఎన్నికల్లో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఏర్పాటైందని అప్పుడు తన కేబినెట్లో ఓ మంత్రి ఒక షాపు యాజమాని నుంచి 5లక్షలు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఆ సమయంలో ఒక ఆడియో తన వాట్సప్ కు వచ్చిందని, దానిని విని ఆ మంత్రిని క్యాబినెట్ నుంచి తొలగించానన్నారు. అంతేకాకుండా సీబీఐ కేసులు వేసి జైలుకు పంపించానని గుర్తు చేశారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ అంటే అని గత ఉదంతాలను వివరించారు. విపక్షాలను జైలుకు పంపి రాజ్యాధికారాన్ని సాధించాలని బీజేపీ ఆలోచిస్తోందన్నారు. అందులో భాగంగానే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి నలుగురుతో పాటు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరైన్ ను అరెస్ట్ చేశారని తెలిపారు. ఇలా మరికొన్ని రాష్ట్రాల్లోని నేతలను అక్రమ కేసులు పెట్టాలని బీజేపీ భావిస్తోందన్నారు. తదుపరి జాబితాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇలా చాలా మంది ఉన్నారన్నారు. బీజేపీ మాట వినేవాళ్లకు మంచి చేస్తూ, వినని వాళ్లపై ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.గతంలో జైలు నుంచే పాలన అందించిన కేజ్రీవాల్ ఒక్కసారిగా ప్రజల్లోకి రావడంతో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే సీఎం కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ మనీలాండరింగ్ కేసులో లిక్కర్ పాలసీ కుంభకోణంలో అరెస్టు చేసింది. నిన్నటి వరకు ఆయన జ్యుడీషియల్ కస్టడీ కింద తీహార్ జైలులో ఉన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన పార్టీ తరఫున ప్రచారం చేసుకునేందుకు మధ్యంతర బెయిల్ పై పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవడం కోసం 21 రోజులు అనుమతి ఇచ్చింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీకి పెద్ద ఊరట లభించినట్లయింది.

## కాళేశ్వరం.. విచారణ ముమ్మరం

కమిషన్ విజ్ఞప్తి మేరకు ఎన్‌డీఎస్‌ఏ మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి అందించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా పిల్లర్ల కుంగుబాటుకు కారణం అని ఆ నివేదికలో ఎన్‌డీఎస్‌ఏ పేర్కొన్నట్టు తెలిసింది. 2019 జూన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని, నవంబర్‌లోనే బ్యారేజీలో పలు లోపాలు బయటపడ్డాయని పొందుపరిచింది. ఏడవ బ్లాకులో 19 నుంచి 22 వరకు కుంగిన పిల్లర్లను మరమ్మతు చేసినా పూర్తి స్థాయిలో గ్యారెంటీ ఇవ్వలేమనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్టు సమాచారం. మిగిలిన పిల్లర్లకు సంబంధించి మరింత అధ్యయనం చేయాలని నివేదికలో సూచించింది. అలాగే, తాత్కాలిక మరమ్మతులు చేయాలనే ప్రస్తావననూ ఎన్‌డీఎస్‌ఏ తెచ్చినట్టు తెలిసింది. ఈ అంశంపై పీసీ ఘోష్ కమిషన్ సీరియస్‌గా చర్చిస్తున్నట్టు సమాచారం.పీసీ ఘోష్ కమిషన్ కూడా వరుస సమావేశాలు నిర్వహించనుంది. ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, సాండ్ రిపోర్టులపై కూలంకషంగా చర్చించనుంది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత వివరాలన్నీ క్రోడీకరించి ఎవరికి నోటీసులు ఇవ్వాలనే అంశాన్ని కమిషన్ పరిశీలించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందన్న ఆరోపణలు రావడంతో దానిపైనా కమిషన్ ఎంక్వైరీ చేయనుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు టెండర్ మొదలై 2019 జూన్ పూర్తయ్యే నాటికి జరిగిన పరిణామాలను పరిశీలించి అవసరమైన వారిని పిలిచి పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో 32 డిపార్ట్‌మెంట్లు, పలు ఏజెన్సీలు ఉన్నాయి. వీటితోపాటు గత ప్రభుత్వంలోని పెద్దలను కూడా పిలిచి విచారించే చాన్స్ ఉన్నది.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

**ఎడాపెడ వాగ్దానాలు.. చేసిన కష్టం గాడిదపాలు...**

**అక్షరాన్ని నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టులకు మొండి చేయి మిగిలింది...**

**తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఈ నేపథ్యంలో ఆయా పార్లమెంటు అభ్యర్థుల ప్రచారం కోసం పగలు రాత్రి కష్టపడ్డ కార్యవర్గం ప్రచారానికి ఉపయోగపడే మహిళల కష్టాన్ని నీరుగార్చిన నేతల తీరుతేనులపై 'జయభేరి' కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...**



✍ **జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు అభ్యర్థులుగా ఎన్నుకోబడ్డ ఆయా రాజకీయ పార్టీల ఎంపీ అభ్యర్థులు వారి వారి యొక్క ప్రచారానికి భారీగా మహిళలను వాడుకున్నారు... కొందరు అభ్యర్థులు ఏరోజుకారోజు పేమెంట్ చేస్తూ మహిళలను ప్రచారానికి వాడుకొని మా పార్టీ బలం బలహీనతలు ఎంతో చూడండి అంటూ ప్రచారంలో హోరెత్తించి జెండాలను కప్పి కావలసిన కూలీలను అందించి ఎడాపెడ చిన్న పెద్ద తేడా ముసలి ముతక అనే లేకుండా వారిని వాడుకొని వదిలేశారు... మరి కొంతమంది ఎంపీ అభ్యర్థులు వాడుకోవడంలో మేమే నెంబర్వన్ అంటూ వాడుకొని డబ్బులు ఇవ్వకుండా వదిలివేయడం ఇప్పుడు ఆసక్తిగా నెలకొంది.. తాజాగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారానికి బాగానే అంగు ఆర్భాటాలు చేసి ప్రచారం కొనసాగించారు.. గెలుపు నాదే అంటూ ధీమా వ్యక్తం చేసేలా లోకల్ కాకపోయినా నాన్ లోకల్ అయినా ఇక్కడ గెలిచేది నేనే అంటూ ఉపన్యాసాలు వాగ్దానాలు బాగానే దంచి కొట్టారు... ఇది బాగానే ఉంది కానీ మేడ్చల్ మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి మహిళలు భారీగా ప్రచారం కొనసాగించారు. కానీ ఇక్కడే వచ్చింది అసలు సమస్య... ప్రచారం చేసిన మహిళలకు డబ్బులు ఇవ్వలేదంటూ రోజు ఇంటి చుట్టూ తిరుగుతూ జవాబు రాక కన్నీటి పర్యంతమై తిడుతూ వెళ్ళిపోవడం నా సర్వేలో బయటపడింది... అంతేకాదు పార్టీ కోసం ప్రింటింగ్ చేసిన యజమానులు సైతం నా సొంత డబ్బులు పెట్టుకొని చేశాను నాకు డబ్బులు ఇవ్వలేదు అంటూ పొద్దున్నే 6 గంటలకు వచ్చి ఇంటి ముందర కావలి కాసే దౌర్భాగ్యం ఏర్పడిందని మరొక వ్యక్తి తన గోడును వెళ్ళబోసుకున్నాడు....

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఓడిపోవడం ఖాయం ఎందుకంటే తాండూరులో గెలవలేని అభ్యర్థి.. మల్కాజ్గిరి పార్లమెంటులో తన భార్యని నిలబెట్టడం ఓటమిని అంగీకరించినట్లే అని స్థానిక ప్రజలు గంటపదంగా చెప్తున్నారు...వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నుకోవడం... ఇక్కడ గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా పోటీ చేసి గెలిచి కాంగ్రెస్ సత్తాను చూపించడం.. ఇప్పుడు ఈ రెండిటి మధ్య పోరాటం అగమ్య గోచరంగా కనిపిస్తోంది.. ప్రచారం అయితే ముగిసింది కానీ కాయకష్టం చేసిన మహిళలకు ప్రచారం చేసిన కూలీలకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎందుకు దక్కిందని ఆ నోట ఈ నోట అనేక ఆరోపణలు గుప్పున వినిపిస్తున్నాయి.

ఇక ఇది చాలదన్నట్టు ఆయా పార్టీల అభ్యర్థుల చుట్టూ జర్నలిస్టులు సైతం ప్రకటనల పేరుతో డబ్బులు వసూలు చేయడం ఇది ఒక పరిపాటిగా మారిపోయింది. పెద్ద పత్రికలకు లక్షల్లో అందిస్తే చిన్న పత్రికలంటూ తక్కువ అమౌంట్ను అందిస్తూ కవర్లు పంచుతూ పబ్బం గడుపుకున్న పార్టీ ఎంపీ అభ్యర్థులు ప్రచారానికి వచ్చిన మహిళలకు ఎందుకు డబ్బులు ఇవ్వలేకపోయారో వారికే తెలియాలి... ఇక జర్నలిస్టులు అక్షరం నమ్ముకుని ప్రజలకు అభ్యర్థుల పనితీరుపై వాగ్దానాలపై విశ్లేషణ చేసే పని వదిలేసి కాసుల కోసం ఆయా పార్టీ నేతల ఇళ్ల చుట్టూ తిరగడం దేనికి సంకేతం... ప్రతిదీ కరెన్సీ నోట్ల కట్టల మధ్య మనిషి జీవన విధానం మారిపోతున్న నేటి తరుణంలో ఎన్నికలు వస్తే పండగలే ఆ తర్వాత ఏ పని దొరకగా తాగుడుకు అలవాటు పడి ఎంతోమంది జీవితాలను బలి చేసుకుంటున్నారు....

ఇక ఈసారి 2024 పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల వాగ్దానాలు నీటి మూటలుగా మారుతాయి అన్న సందేహం కూడా ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది...

ఇదే కోవలో మల్కాజ్గిరి ఎంపీ బిజెపి పార్టీ అభ్యర్థి స్థానికుడు కాకపోవడం అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన అభ్యర్థి స్థానికురాలు కాకపోవడం.. మొత్తానికి బిఆర్ఎస్ నుంచి వచ్చిన అభ్యర్థి స్థానికుడిగా కెసిఆర్ మెప్పును పొందిన ఎంపీ అభ్యర్థిగా ప్రజల నుంచి ఓట్లు దండుకునే అవకాశాలు లేకపోలేదు... ఇదే గనక కొనసాగితే మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు అన్న సంకేతాలు బలంగా వినపడుతున్నాయి.. పార్టీ కోసం పనిచేసిన వారికి కనీసం వారి ఖర్చులకు కూడా డబ్బులు ఇయ్యని పరిస్థితి దాపురించింది అంటే కాంగ్రెస్ పార్టీ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం డబ్బులు ఇచ్చిందా ఇవ్వలేదా మరీ ఇంత దారుణంగా ప్రవర్తిస్తారా అంటూ దుమ్మెత్తి పోయడం సర్వేలో బట్టబయలైంది... జర్నలిజన్లో విలువలు తగ్గిపోయి నేతల ఇళ్ళ ముందు కావలి కాసే బతుకు నేటి జర్నలిస్టులది రిపోర్టర్ల బతుకు అయిపోయింది... సంస్థల ఆశలకు హద్దు లేకుండా పోవడం అక్షరాన్ని సంధించే జర్నలిస్టు అమ్ముడు పోవడం నేతల ఇళ్ళ ముందు కావలి కాయడం ఈదా ఒక జర్నలిజం బతుకు అంటూ చీదరించుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. ఎన్నికల మాట దేవుడెరుగు కానీ జర్నలిస్టుల బతుకు అగమ్య గోచరంగా మారిపోతుంది. ప్రతిరోజు ఓ సమరమే చేయాలి. ఎందుకంటే ఆ సమస్త పెట్టే ఇబ్బందులు అంతా ఇంత కాదు... ఎలాగైనా పార్టీ అభ్యర్థులను పట్టుకోవాలి వాళ్ల నుంచి చిన్నదో పెద్దదో ఒక ప్రకటన ఖర్చును తీసుకురావాలి అన్నా బాధ్యత బుజస్కందాలపై పడి అక్షరాన్ని సంధించే జర్నలిస్టు అమ్ముడు పోయే పరిస్థితికి దాపరిస్తోంది...

పెద్ద పత్రికలే వాస్తవాలను బయటికితీస్తుంది వారికే పెద్దపీట వేస్తామంటే నేటి సమాజంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో వెబ్ మీడియా సోషల్ మీడియా వార్త పత్రికలు ఎంతో కష్టపడుతూ పనిచేస్తున్న వారికి కనీస మర్యాదలు కూడా లేకపోలేదు.. అంటే తెలంగాణ ఉద్యమంలో పెద్ద పత్రికలు తెలంగాణ ఉద్యమాన్ని ఏనాడైనా రాసాయా అని అడిగే వాడే లేకపోతున్నాడు... తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు పెద్ద పత్రికలే తమ అధిపత్యాన్ని జలాయించాయి తెలంగాణ రాష్ట్ర వచ్చిన తర్వాత కూడా పెద్ద పత్రికలే తమ స్వార్థానికి పరాకాష్టగా మిగిలిపోతున్నాయి.. ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు సైతం ప్రతి రాజకీయ నాయకులు కూడా పెద్ద పత్రికల వారికి కాసులు గుమ్మరిస్తూ నిజాలను బయటపెట్టనీయకుండా దాచిపెట్టిన మహానేతలు ఎందరో మన చుట్టూ.. మన మధ్యనే ఉన్నారు.

అదేదో కాంట్రవర్సీగా రాస్తేనే మనల్ని గుర్తిస్తారు అని అనుకునే పత్రికలు లేకపోలేదు... ఇదంతా ఎందుకు చెబుతున్నాను అంటే రాజకీయ చదరంగంలో జర్నలిస్టులు పావులుగా మారిపోయి బాధ్యతలు మరిచిపోతున్నారు..

ఇది చాలదు అన్నట్టు రాజకీయ నాయకులు ప్రజలని పౌరులని ఆఖరికి జర్నలిస్టులను వాడుకొని వారికి మొండి చేయి చూపిస్తూ మీరేం రాసుకుంటారు రాసుకోండి మీరేం చేసుకుంటారో చేసుకోండి అనే విధంగా మారిపోతున్న నేటి రాజకీయ పార్టీ ఎంపీ అభ్యర్థుల పనితీరు చూస్తే వీళ్ళ రేపటి ప్రజాస్వామ్యంలో ఎంపీలుగా గెలిచి ప్రజలకు సేవ చేస్తారా అని అనుమానం కూడా రాకమానదు... ఏది ఏమైనా తస్మాత్ జాగ్రత్త.. ఒక్క మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజక వర్గమే కాదు తెలంగాణలోని అన్ని పార్లమెంటు నియోజక వర్గాలలో నాయకులను చూసి ఓటెయ్యండి.. పార్టీలను చూసి ఓటు వేయకండి అనేది నిర్మొహమాటంగా నిర్లజ్జగా చెప్పదలుచుకున్నాను...



✍ **కదారి శ్రీనివాస్**
**కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత గాయకులు, సామాజిక ఉద్యమకారులు**

## గజ్వేల్ లో బీఆర్ఎస్ రోడ్ షో

పని చేస్తారు. ఎలా చల్లుతారు.ఇంటికొక క్యాలెండర్ పంచితే ఆ క్యాలెండర్లు కడుపు నింపుతాయా. బిజెపి పేదల వ్యతిరేక పార్టీ కర్షకుల వ్యతిరేక పార్టీ. నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడిని నడ్డి విరిచింది బిజెపి. రేవంత్ రెడ్డి అలవి గాని హామీలు ఇచ్చి చేతులెత్తేశాడు. రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి, తులం బంగారం ఇలా అన్ని ఉత్త మాటలే అయ్యాయి. కాంగ్రెస్ గాడిద గుడ్డు ఇచ్చింది.కాంగ్రెస్ వచ్చింది నీటి కొరత కరెంటు కోతలు మొదలైంది. కాంగ్రెస్ వచ్చాక గజ్వేల్ లో 150 కోట్ల పనులు ఆపేసింది. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని కేసీఆర్ నిలదీస్తే..రేవంత్ రెడ్డి కేసీఆర్ పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మన కేసీఆర్ ని అలా తిడితే ఊరుకుందామా.. మీ ఓటుతో ఆ రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పాలని కోరుతున్నా. వడ్ల కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్కు ఓట్లలో మనం తరుగు పెట్టాలి. ఆర్ అండ్ ఆర్ కాలనీలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసే బాధ్యత ఆయనదే. కెసిఆర్ గారు కూడా గొప్ప యాదాద్రి నిర్మించారు కానీ ఓట్ల కోసం ఏనాడు ఆ గుడి గురించి మాట్లాడలేదు. బిజెపి మాత్రం అభివృద్ధి గురించి మాట్లాడకుండా మత రాజకీయాలు చేస్తున్నది. ఈవీఎం మీద నాలుగు నెంబరు కారు గుర్తుపై ఓటు వేసి వెంకటరామరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

ఎంపి అభ్యర్థి వెంకటరామరెడ్డి మాట్లడుతూ 11 సంవత్సరాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో పీడీగా, జాయింట్ కలెక్టర్ గా, కలెక్టర్ గా వివిధ హోదాల్లో మీకు సేవ చేసే భాగ్యం కలిగింది. మీ ఆదరణను, ఆప్యాయతను ఎప్పటికీ మరిచిపోలేను. మీ సేవకుడిగా, మీలో ఒకడిగా ఉండాలని మీ ఆశీర్వాదం కోరుతూ మెదక్ ఎంపీగా మీ ముందుకు వస్తున్నాను. ఉమ్మడి మెదక్ ప్రజల రుణం తీర్చుకోవాలనే సదుద్దేశ్యంతో, నా ఉమ్మడి కుటుంబ ఆస్తి నుంచి రూ. 100 కోట్లతో వెంకటరామ రెడ్డి ట్రస్టు ద్వారా సేవలందిస్తాను. పేద పిల్లలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ, యువతకు స్కిల్ డెవలప్మెంట్, మహిళా సాధికారత కోసం కార్యక్రమాలు నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. నిబద్ధత కలిగిన అధికారిగా, పేదలకు సేవ చేసిన వ్యక్తిగా ఉమ్మడి మెదక్ ప్రజలకు నా జీవితం తెరిచిన పుస్తకం. మరోసారి మీకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని, మీ ఎంపీగా నన్ను దీవించాలని చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## పోలింగ్ కు పోలీసులు సిద్ధం

కమిషనరేట్ పరిధిలో మొత్తం సుమారు 60 లక్షలు జనాభా ఉండగా అందులో 35 లక్షల 27 వేల 441 ఓటర్లు ఉన్నారు. మార్చ్ 16 ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైన తర్వాత ఇప్పటివరకు 11.9 కోట్ల క్యాష్, 75లక్షలు విలువ చేసే 12,240 లీటర్ల లిక్కర్,14.7 లక్షలు విలువజేసే 245grms ప్రెసియోస్ మెటల్స్, ఒకటి పాయింట్ 9 5 కోట్లు విలువచేసే డ్రగ్స్, 9.26 లక్షలు విలువ చేసే ఫ్రీ బీస్ సీజ్ చేసాము. 8 అంతర్ జిల్లా చెక్ పోస్టులు, 29 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 25 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేసాము. ప్రజలలో ధైర్యం నింపడానికి ఇప్పటివరకు 114 ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాము. కమిషనర్ పరిధిలో 1114లైసెన్స్ వెపన్స్ ఉండగా, ఇప్పటివరకు 806 డిపాజిట్ చేసుకున్నాము. మార్చి 16 ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఇప్పటివరకు 1036 నాన్ బెయిలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూట్ చేసాము, 4892 మంది రౌడీషీటర్ లను, అనుమానితులను బైండోవర్ చేశామని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించనందుకు ఇప్పటివరకు 14 కేసులు బుక్ చేసాము. అన్ని పోలింగ్ స్టేషన్స్ ను జియో ట్యాగింగ్ చేశాము, ఎన్నికల ప్రక్రియ మానిటర్ చేయటానికి 72మంది ఐటి ఆఫీసర్స్ ను డిప్లాయ్ చేసాము. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి రాచకొండ పోలీస్ కమిషనరేట్ టీం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని అన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే .. బాంబులు పేలే ప్రమాదం వుంది



✍ **జయభేరి, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బిజెపి శ్రేణుల ర్యాలీ ర్యాలీకి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హాజరయ్యారు. రాజా సింగ్ మాట్లాడుతూ ఏ విధంగా దుబ్బాక ప్రజలు గెలిపించి అసెంబ్లీ పంపారో పటాన్ చేరు ప్రజలు ఓటేసి పార్లమెంట్ కు పంపుతారని నమ్మకం వుంది. దేశ రక్షణ, ధర్మ రక్షణ కొరకు ఓటు వేసి పార్లమెంట్ పంపుతారు. హమారే బడే సాలేకు దర్ హోగా ఈ రోజు భారత్ లో ఎలాంటి ప్రధాని కావాలి. ఇక్కడ కాంగ్రెస్ గెలిచి దేశంలో కాంగ్రెస్ గెలిస్తే దేశమంతటా బాంబుల ధమాకా మోగుతుంది. పాకిస్తాన్ తో పంగ తీసుకుంటే అతని దగ్గర అణుబాంబులు వుంటే. మన దగ్గర లేవా అణు బాంబులు లేవా. చాలా చోట్ల మసీదుల్లో సమావేశాల్లో చర్చ జరుగుతుంది.. కాంగ్రెస్ ఓటు వెయ్యాలని. ముస్లిం లతో ఒక్కటే అడుగుతున్న ఎం తక్కువ చేశాం కాంగ్రెస్ వస్తే మళ్ళీ అయోధ్యలో మళ్ళీ బాబ్రీ పేరుతో తాళం వేస్తారు. హిందువుల సంఖ్య 8% శాతం తగ్గింది .ముస్లిం ల సంఖ్య 43% కు పెరిగింది. రోహంగ్యలు దాగి వున్నారు. ఎవరు ఎది చేసిన మూడో సారి మోడీని ప్రధాన మంత్రి కావడాన్ని ఎవరు ఆపలేరు. దేశంలో కొంతమంది నపుంసక నేతలు మోడీని తిడుతున్నారు. నాడు గుజరాత్ సింహం అన్నవారునేడు మోడీ ని తిడుతున్నారు. మెట్రో ను సంగారెడ్డి వరకు పొడిగింపు కొరకు బిజెపిని గెలిపించాలన్నారు.

# దేశంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు ఆదర్శవంతమైనవి

- దేశంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు ఆదర్శవంతమైనవి
- బీఆర్ఎస్ పై ప్రజలలో పెరిగిన అభిమానం, చైతన్యం
- మల్కాజిగిరి ప్రజలకి ఎన్నో సేవలను చేసిన సోషల్ వర్కర్
- ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే స్థానికుడు మన రాగిడి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందాం
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ నగర పరిధిలో వివిధ డివిజన్లలో బైక్ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మన స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణకి పట్టిన చీకట్లు తొలగి మళ్ళీ వెలుగులు ఉదయించాలి అంటే బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తా మన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని తెలియచేశారు. కొడంగల్ లో ఓడిన రేవంత్ రెడ్డిని మల్కాజ్గిరి ప్రజలు అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే ఏ ఒక్కరోజు పార్లమెంటుకు వెళ్లి మల్కాజ్గిరి ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నమే చేయలేదన్నారు. అహకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని పార్లమెంటు కు పంపాలన్నారు.



బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్, బిజెపి పార్టీలను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏంపల్ల అనంత రెడ్డి, దొంటిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మహిళాఅధ్యక్షురాలు నిర్మల, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అమ్మాయిల ఫోటోలను న్యూడ్ మార్చే నిందితుడు అరెస్టు

**జయభేరి, మేడ్చల్ :**

అమ్మాయిల ఫోటోలను సేకరించి న్యూడ్ చిత్రాలుగా మార్చి ఇంస్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మహమ్మద్ అర్షద్ అనే వ్యక్తిని మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కి తరలించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇద్దరమ్మాయిల ఫోటోలు మార్చి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా మేడిపల్లి పిఎస్ లో బాధితుల ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు మహ్మద్ అర్షద్ ని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. న్యూడ్ వీడియోలు మార్పిడి చేసి బాధితులకు పంపి లవ్ చేయాలని మానసికంగా వేధించేవాడు. నిందితుడు మహమ్మద్ అర్షద్ ని రిమాండ్ కు తరలించారు...

## పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ

- సునీత మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం
- ప్రచారంలో సైనికుల్లా పనిచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా 800 ద్విచక్ర వాహనాలతో భారీ "బైక్ ర్యాలీ" నిర్వహించారు. మేడిపల్లి లోని చేనిగిచర్ల ఎక్స్ రోడ్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ మేడిపల్లి, పర్వతపూర్, పీర్జాదిగూడ, బుధనగర్, మల్లికార్జున నగర్, పి&టీ కాలనీ ల మీదుగా దిగ్విజయంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులుగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మాలిపెద్ది సుదీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ హామీలు ప్రజలలో విశేషా ఆదరణ పొందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి లభిస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గత 20 రోజులుగా ప్రతిరోజు ఎండలను లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, బైక్ ర్యాలీలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులకు, ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డ్ ఇంచార్జ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, sc సెల్, బీసీ సెల్, st సెల్ నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్పల్ గడ్డ మీద భారీ బైక్ ర్యాలీ

- బీఆర్ఎస్ శ్రేణులలో సమర ఉత్సాహం నింపిన భారీ బైక్ ర్యాలీ
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- జోరుగా సాగిన గులాబీ ప్రచారం..
- రోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- అదుగదుగునా ఘన స్వాగతం పలికిన ప్రజలు..

**జయభేరి, ఉప్పల్ :**

నడువు నడవవే రామక్క సాంగ్ లతో బైలెల్లి వస్తుండు.. మన లక్ష్మన్న.. కారు గుర్తుకే మన ఓట్లను వేద్దాం బీఆర్ఎస్ ను గెలిపిద్దా.., దేక్ లెంగే.., మల్కాజిగిరి గడ్డ మీద.. యుద్ధం మొదలో.. అనే DJ పాటలతో హోరెత్తించారు మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. చిల్కానగర్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఉప్పల్, ఉప్పల భగాయత్ బొప్పన చెరువు శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆ తర్వాత ఉప్పల్ రింగ్ రోడ్డు మీదుగా.. హబ్సిగూడ నుంచి రామంతపూర్ వరకు ప్రచారం సాగింది. వారితో పాటు ఉప్పల్ ఎన్నికల ఇంఛార్జి ఎండీ జహంగీర్ పాష, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన శనివారం సాయంత్రం మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా.. BRS పార్టీ శ్రేణులతో కలిసి, ఉప్పల్ నియోజకవర్గం లోని సాగిన బైక్ ర్యాలీలో పాల్గొని, ఈ నెల 13 న జరిగే ఎన్నికల్లో EVM బ్యాలెట్ నెంబర్ .4 కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి డివిజన్ లో నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతాలు పలుకుతూ, 100% గెలుపు మనదే అంటూ, భారీ ఎత్తున నియోజకవర్గం అన్ని డివిజన్ ల నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వేలాది సంఖ్యలో తరలివచ్చ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో.. BRS పార్టీ ఉప్పల్ యూత్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.





## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా, డా. ఏఎస్ రావు నగర్ డివిజన్, చర్లపల్లి డివిజన్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగింది

- శామీర్ పేట్ లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు గుదే శరత్ కుమార్, కొరివి కృష్ణ



**జయభేరి, మే 11:**

భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని శామీర్ పేట్ మండల యువ మోర్చా అధ్యక్షుడు గుదే శరత్ కుమార్ అన్నారు0 శామీర్ పేట్ మండల కేంద్రంలో గుదే శరత్ కుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ప్రచారంలో బీజేపీ కి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలతో ఎంతో మంది లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు సైతం ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికల్లో ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కైరా యాదగిరి, మాజీ యువమోర్చా మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ, నాయకులు మాల్యాల మహేష్, కొంగ బాలకృష్ణ, మధురెడ్డి, పాక మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, పాక నాగరాజు, వెంకటేష్, ఉపేందర్, చందు, రమేష్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రచారం



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండల పరిధిలోని గోడకండ్ల వెంకటేశ్వర్ నగర్ గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు శనివారం తెల్లవారుజాము నుంచే ప్రచారాన్ని గ్రామంలో ప్రతి ఇంటికి కాకుండా ఉపాధి పనికి వెళ్లే కార్మికుల కూలీల దగ్గరికి వెళ్లి నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వారందరినీ కోరడం జరిగింది దానితోపాటు 9 ఏళ్ల తెలంగాణ ఏ విధంగా అభివృద్ధి చెందిందో గత పాలకులు 60 సంవత్సరాలు పాలించి ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా చేశారు ఒకసారి గమనించాలంటూ వివరిస్తూ ప్రచారం ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగ రాష్ట్ర నాయకులు బాదేపల్లి పులి రాజ్ గౌడ్ మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కట్కూర్ నారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నరసింహ, కాశగోని యాదయ్య, కే లక్ష్మణ్ శంకర్, జిట్టే జగన్, మనోజ్, గోపి, నిరంజన్ గౌడ్, ఇలియాస్ బీరెల్లి మహేందర్, పరమేష్, బొడ్డు మధు, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ మృతి బాధాకరం

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



**జయభేరి, దేవరకొండ :**


నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హైదరబాద్ నిమ్స్ హాస్పటల్ కనిలాల్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

# మూవీభేరి



## మెగాఫోన్ పట్టనున్న ఆర్జే

పెళ్లిచూపులు, డియర్ కామ్రేడ్, దొరసాని, అన్నపూర్ణ ఫొటోస్టూడియో వంటి విభిన్న చిత్రాలను నిర్మించి, తరుణ్‌భాస్కర్, భరత్ కమ్మ, కేవీ మహేంద్ర, సంజీవ్‌రెడ్డి వంటి అభిరుచి గల దర్శకులను పరిశ్రమకి పరిచయం చేసిన 'బిగ్‌బెన్ సినిమాస్' సంస్థ త్వరలో మరో డైరెక్టర్‌ని ఇండస్ట్రీకి అందించనుంది. తనెవరో కాదు, డబ్బింగ్ ఆర్టిస్టుగా, ఆర్జేగా గుర్తింపు తెచ్చుకున్న శ్వేత పీవీఎస్. 'ఉప్పెన' సినిమాలో కృతిశెట్టికి డబ్బింగ్ చెప్పిందే శ్వేతే కావడం విశేషం. ఆదివారం ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. తమ సంస్థలో వచ్చిన గత చిత్రాల కోవలోనే ఈ సినిమా కూడా రిచ్ కంటెంట్‌తో, న్యూకాన్సెప్ట్‌తో ఉంటుందని వారు తెలిపారు.



## అభిమానుల కోరిక తీర్చేందుకే..

'నా జీవితంలో 'బాహుబలి' చేసిన మ్యాజిక్ ఎప్పటికీ మరిచిపోలేను. ఆ సిరీస్‌ని కొనసాగించమని చాలామంది అభిమానులు అడిగారు. వారందరికోసం 'బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించాం. తొమ్మిది ఎపిసోడ్స్‌తో ఈ నెల 17 నుంచి డిస్నీ, హాట్‌స్టార్ వేదికగా ఈ యానిమేషన్ సిరీస్ ప్రసారం కానుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి.' అని ఇన్‌స్టా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. ఇంకా ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ ' 'ది లెజెండ్ ఆఫ్ హనుమాన్'కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. ఈ సిరీస్ తెలుగుతోపాటు ఆరు భాషల్లో అందుబాటులోకి రానుంది.' అని తెలిపారు రాజమౌళి. ఇదిలావుంటే.. ప్రస్తుతం మహేశ్‌బాబుతో ఆయన పాన్‌వరల్డ్ సినిమా తీసే పనిలో ఉన్నారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతున్నది.

## అపరిచితుడు మళ్లీ వస్తున్నాడు



ప్రస్తుతం రీరిలీజుల పర్వం నడుస్తున్న నేపథ్యంలో పాత బ్లాక్‌బస్టర్లన్నీ మరోసారి థియేటర్లలో ప్రేక్షకులను పలకరిస్తున్నాయి. ఇటీవలే శంకర్ 'ప్రేమికుడు' విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పుడు శంకర్ మరో బ్లాక్‌బాస్టర్ 'అపరిచితుడు' కూడా విడుదల కానుంది. 19ఏళ్ల క్రితం శంకర్, విక్రమ్ కలయికలో వచ్చిన ఈ సినిమా దేశవ్యాప్తంగా సృష్టించిన హంగామా అంతాఇంతాకాదు. అప్పట్లోనే పాన్ ఇండియా స్థాయిలో విజయం సాధించిన సినిమా ఇది. మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధపడుతున్న రామం.. సందర్భాన్ని బట్టి రెమోగా, అపరిచితుడిగా మారుతూ సూపర్‌హీరోని తలపిస్తూ దేశద్రోహుల్ని విచిత్రంగా అంతమొదిస్తుంటాడు. వైవిధ్యమైన కథాంశం, శంకర్ దర్శకత్వ శైలి, విక్రమ్ అభినయం, హరీశ్‌జైరాజ్ సంగీతం.. ఈ సినిమాను అఖండవిజయానికి కారణాలు. మళ్లీ ఈ నెల 17న 700 థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది.

## సెర్చింగ్ సత్యభామ

పోలీస్‌ఆఫీసర్‌గా కాజల్ అగర్వాల్ నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'సత్యభామ'. నవీన్‌చంద్ర ఇందులో అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. సుమన్ చిక్కాల దర్శకుడు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే రెండు పాటలను విడుదల చేశారు. ఇప్పుడు మూడో పాటను కూడా ఈ నెల 15న విడుదల చేయనున్నారు. 'వెతుకు.. వెతుకు..' అంటూ సాగే ఈ పాటకు సంబంధించిన రిలీజ్ అనౌన్స్‌మెంట్‌ను శనివారం విడుదల చేశారు. నేరస్తులను పట్టుకోవడం కోసం 'సత్యభామ' చేసే సెర్చింగ్ నేపథ్యంలో ఈ పాట వస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రకాశ్‌రాజ్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: బి.విష్ణు, సంగీతం: శ్రీచరణ్ పాకాల, సమర్పణ: శశికిరణ్ తిక్క.





## అవి జరగాలంటే దైవం కరుణించాలి

ఇటీవల ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్తకు ఉండవలసిన గుణగణాల గురించి ఆసక్తికరంగా మాట్లాడింది అందాలభామ కృతిసనన్. 'నాకు కాబోయే భర్త అన్ని విషయాల్లోనూ నాకు సరితూగేలా ఉండాలని నేను కోరుకోను. తనకు మంచి మనసు ఉంటే చాలు. నిజాయితీగా ఉండాలి. చక్కటి సెన్సాఫ్‌హ్యూమర్ కలిగిన వాడైవుండాలి. నన్ను నవ్వించాలి.. నన్ను, నా పనిని గౌరవించాలి. నాతో ఎక్కువ సమయం గడపాలి. అన్నింటికంటే ముఖ్యంగా నన్ను బాగా చూసుకోవాలి. ఇవన్నీ జరగాలంటే దైవం కరుణించాలి. కానీ దేవుడు అన్నీ ఇవ్వడు. అందుకే ఎక్కువగా ఆశిస్తే ఒత్తిడి పెరుగుతుంది. ఏం జరిగినా.. ఏలాంటి వాడొచ్చినా ఫేస్ చేయడానికి సిద్ధంగా ఉండాలి.' అంటూ చెప్పుకొచ్చింది కృతి సనన్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ నిర్మాతగా మారింది. 'దో పత్తీ' అనే సినిమా నిర్మాణపనుల్లో బిజీగా ఉంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com